



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 28 ఫిబ్రవరి 2026


## నియమాల్ని పక్కనపెట్టి ...

# నాళాలపై బహుళ అంతస్తులు

**అక్రమాల కబందంలో పెద్ద చెరువు నాళాలు...**

**నాళాలు మూసుకుపోయి ముంపు భయం పెరుగుతుంది...**

**పెద్ద చెరువు పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం....**

**వర్షాకాలం ముందు చెరువు నాలాల శుద్ధి అవసరం...**

**కాలువలు... చెరువులపై కబ్జాలు... మౌనంగా అధికారులు...**

**ఇరిగేషన్ అధికారుల కన్నెదుటే అక్రమనలు... చర్యలు మాత్రం**



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని పెద్ద చెరువు నాళాలు రోజు రోజుకి కనుమరుగు అవుతున్నవి,వర్షపు నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోవడంతో ముంపు ప్రమాదం ఏర్పడుతుందని కాలనీవాసులు లబోదిబో

మిగతా 2 లో..



7 లో..

## కొమురవెల్లికి చేరుకున్న మహా పాదయాత్ర.....

## ఎస్సీ ,ఎస్టీల కేసులలో అలసత్వం చేస్తే సహించం

**రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.ఎస్సీ ఎస్టీలపై తప్పుడు కేసులు నమోదు చేయడం తగదని ,ఎస్సీ, ఎస్టీల కేసులలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులకు సూచించారు.శనివారం నాడు మెదక్ జిల్లా కలెక్టరేట్ లో జరిగిన సమీక్ష

మిగతా 2 లో..

# ముందుగా మనం భారతీయులం

**రాళ్ళను నీటిపై తేలేలా చేసినా, నీటితో దీపాలు వెలిగించినా,**

**రాళ్ళలో నుంచి రాగాన్ని పలికించినా.. అది భారతీయులకే సాధ్యం.**

**మన విశ్వగురువుగా ఎదుగుతున్నామంటే, దానికి కారణం మన సంస్కృతి, ధర్మం.**

**తల్లిదండ్రులు, గురువులను మరవద్దు, నమ్ముకున్న ఆశయాన్ని వదలొద్దు.**

**గీతం ఫెస్ట్ లో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను**

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మనం ఏ ప్రాంతం, కులం, భాష ఏదైనా, ముందుగా మనమంతా భారతీయులమని, అది నేటి యువత గుర్తెరిగి మసలుకోవాలని ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను హితబోధ చేశారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న వార్షిక వేడుక ప్రమాణ-2026 ప్రారంభోత్సవంలో శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతీయులుగా మనమంతా గర్వించాలని, ప్రపంచానికే దారిచూపిన, దిశా-నిర్దేశనం చేసిన దేశం మనదన్నారు. రాళ్ళను నీటిపై తేలేలా చేసినా, నీటితో దీపాలు వెలిగించినా, రాళ్ళలో నుంచి రాగాన్ని పలికించినా.. అది భారతీయులకే సాధ్యమని చెప్పారు. మన విశ్వగురువుగా ఎదుగుతున్నామంటే, దానికి కారణం మన సంస్కృతి, ధర్మమని ఆయన పేర్కొన్నారు.

ఆధునిక పోకడలు (ట్రెండ్) ఆకర్షిస్తున్నా, మన ఆలోచనా ధోరణి (మైండ్ సెట్) మారకూడదని, మన సంస్కృతి, విలువలను మరువకూడదని విద్యార్థులకు బోయపాటి హితవు పలికారు. తల్లిదండ్రులు, గురువులను మరవొద్దని, నమ్ముకున్న ఆశయాన్ని వదలొద్దని, అవరోధాలు ఎదురైనా ముందడుగే



మిగతా 2 లో..

## "మెకానికల్ బాజా సే ఇండియా

## డైనమిక్ పోటీల నిర్వహణ

**నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్**



నర్సాపూర్ పట్టణంలోని శుక్రవారం నాడు బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మెకానికల్ బాజా సే ఇండియా రెండొవ రోజు వివిధ విభాగాల్లో బగ్గీల శక్తి సామర్థత పోటీ పరీక్షలు నిర్వహించటం జరిగిందని ఎం బాజా సే ఇండియా కన్వీనర్ శ్రీ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ వేముల మురళికృష్ణ, ప్రొఫెసర్ అఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ బి వి రాజు తెలియజేశారురెండో రోజు ఉత్సాహభరిత వాతావరణంలో విద్యార్థులు తమ ఇంజనీరింగ్ నైపుణ్యాలను యాక్సిలెరోటిన్, స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ ట్రాక్షన్ వంటి కీలక పరీక్షల్లో బగ్గీల జట్లు తమ సామర్థ్యాన్ని



మిగతా 2 లో..

# ముందుగా మనం భారతీయులం





(మొదటి పేజీ తరువాయి..)

వేయాలని, వైఫల్యాలకు వెరవొద్దని సూచించారు. అప్పుడే మంచి భవిష్యత్తు సాధ్యపడుతుందని చెప్పారు. చదువు వల్ల సంస్కారం అలవడాలని, అహంకారం (ఈగో), ఒత్తిడి (స్ట్రెస్), లేదా మాదక ద్రవ్యాల (డ్రగ్స్) వంటి దురలవాట్లు కాదని స్పష్టీకరించారు. 'కల్తీకి ఏదీ అనర్హం కానట్టు' వ్యవస్థ తయారైందని, చివరకు మనం తినే పళ్ళు కూడా కల్తీ కావడం పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు. యువత సంఘటితమై, నడుం బిగించి కల్తీ నిరోధానికి ఉద్యుక్తులు కావాలని బోయపాటి సూచించారు. సెల్ ఫోన్ చేతులో ఉన్న ప్రతి విద్యార్థి ముంగిట యావత్తు ప్రపంచం ఉంటుందని, ఆ జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలే తప్ప, అది ప్రగతికి ప్రతిబంధకంగా మారకూడదని బోయపాటి శ్రీను హెచ్చరించారు. అలాగే అందివస్తున్న అధునాతన సాంకేతికత, కృత్రిమ మేధస్సు (ఏఐ) రెండువైపులా పదునున్న కత్తి వంటిదని, దాన్ని మన పురోగతికే జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే సామాజిక మాధ్యమం (సోషల్ మీడియా) ఎంతవరకు వాడాలనే దానిపై ప్రతి విద్యార్థికీ ఓ అవగాహన ఉండాలని పేర్కొన్నారు. గీతం, హైదరాబాదు ప్రాంగణానికి, తనకూ అనుబంధం ఇప్పటిది కాదని, అఖండ-1 చిత్రంలోని ఓ పాటను ఇక్కడే చిత్రీకరించామని, అప్పటినుంచి ఈ ప్రాంగణం తనదిగా మారిపోయిందని బోయపాటి చెప్పారు. ఇదే సమయానికి మరో కార్యక్రమం ఉన్నా, కేవలం గీతంతో ఉన్న అనుబంధమే ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేసిందన్నారు. ముమ్ముందు ఏ కార్యక్రమానికి ఆహ్వానించినా, వీలునుబట్టి తప్పనిసరిగా పాల్గొంటానని ఆయన హామీ ఇచ్చారు. ఇక ఆయనను వేదికపైకి ఆహ్వానిస్తూ, విద్యార్థి సంధానకర్తలు చేసిన సంభాషణపై వివరణ ఇస్తూ, గాలిలో సుమోలు లేచినా, నిజమైన యుద్ధ ట్యాంకు పైనుంచి హీరో దిగినా, ఆయా పాత్రలు, సన్నివేశాలు, సందర్భం, నేపథ్యానికి తగ్గ భావోద్రేకాలను (ఎమోషన్స్) చూపడానికేనని బోయపాటి స్పష్టీకరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు, ప్రముఖ నేపథ్య గాయని గీతామాధురి పాటల కచేరీ, ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్ లైనర్ బ్యాండ్, యొక్క హై-ఎనర్జీ డీజే సెట్ వంటివి విద్యార్థులను అలరిస్తున్నాయి.

# ఎస్సీ ,ఎస్టీల కేసులలో అలసత్వం చేస్తే సహించం



(మొదటి పేజీ తరువాయి..)

సమావేశంలో చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ. ఎస్సీ ,ఎస్టీలపై దాడులు జరిగితే అరికట్టలన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పై అలసత్వం వద్దని సూచించారు. నర్సాపూర్ పెద్ద చింతకుంట గిరిజనులపై జరిగిన దాడి కేసు విచారణలో ఐవోలు మార్చాలని చైర్మన్ ఎస్పీని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవనానికి మార్చి 26 వరకు స్థలానికి కేటాయించి భవన నిర్మాణం ప్రారంభించాలని ఆర్డీవోను ఆదేశించారు. హవేలి ఘనపూర్ తదితర గ్రామాలలో నెలకొన్న భూమి సమస్యలను 45 రోజులలో పరిష్కరించాలని ఆదేశించారు. నరసాపూర్ మండలం మమతాబాద్ లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి వసతులపై నాణ్యమైన భోజనం పై ఎస్సీ ,ఎస్టీ కమిషన్కు నివేదిక సమర్పించాలని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. బాధితులకు నష్ట పరిహారము అందించడంలో నిర్లక్ష్యాన్ని విడనాడాలన్నారు. ఎస్సీ ఎస్టీ బాధితులకు ప్రారంభం కింద డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని చైర్మన్ ఆదేశించారు. హత్య అత్యాచారం సాంఘిక విష్కరణ తదితర కేసులలో బాధితులకు పక్క ఇండ్లను అందించాలని కోరారు. చరిత్రలోనే రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ ఆధ్వర్యంలో సైబరాబాద్ మల్కాజ్గిరి హైదరాబాద్ జిల్లాలలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ బాధితులకు డబుల్ బెడ్ రూమ్లను పంపిణీ చేశామని తెలిపారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. మెదక్ పట్టణంలోని సి కార్పొరేషన్ నూతన దుకాణాల సముదాయాలను తక్షణమే నిర్మాణాలను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ నగేష్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ, ట్రైన్ అధికారి సింధు,డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ తదిత దళిత సంఘాల నాయకులు డివిఎంసి సభ్యులు పాల్గొన్నారు



## పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్




మండలంలోని కర్చల్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నందు కమ్యూనిటీ పూర్ వాటర్ సంస్థ ద్వారా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం శుక్రవారం నాడు ప్రారంభం చేయడం జరిగింది , విద్యార్థులు అందరికి స్టీల్ వాటర్ బాటిల్స్ ఇవ్వడం జరిగింది ఈయొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి.నర్సింలు జిహెచ్ఎం మానయ్యా ఎంఈఓ రాయికోడ్, ఖ.నాగేష్ జిహెచ్ఎం రాయికోడ్, జీ. శాన్తయ్యా జిహెచ్ఎం హసన్బాద్, సర్పంచ్ ఊర్మిళ శ్రీనివాసరెడ్డి ఏ ఏ పి సి చైర్మన్ షాహిన్ బేగం ,ఈ సంస్థ మేనేజర్ వీ రమేశ్ ,శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ ,,ఖైరాత్ అలీ నాగరాజు , సురేఖ, గంగమణి, యాదయ్య,, ప్రకాష్ ,,శ్రీనివాస్ సీఆర్పీలు రాజు మరియు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# నియమాల్ని పక్కనపెట్టి ...

# నాళాలపై బహుళ అంతస్తులు

(మొదటి పేజీ తరువాయి..)



మంటున్నారు. పెద్ద చెరువు నుండి బంధం కొమ్ము వెళ్లే ఫీడర్ నాలాను పూర్తిగా కాంక్రీట్ తో నిర్మాణం చేపట్టి బహుళ అంతస్తుల,భవనాలు, షెడ్లు నిర్మించడంతో సహజ జల ప్రవాహం దెబ్బతింటుంది అని గ్రామస్తులు మండిపడుతున్నారు. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాలాల పరిమితులు గుర్తించకుండా లేఅవుట్లు మంజూరు చేశారన్న విమర్శలు గుప్పుమని వినిపిస్తున్నాయి, బఫర్ జోన్ ప్రాంతాల్లోనూ నియమాలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారు. ఎఫ్ టి ఎల్ ఫుల్ ట్యాంక్ లెవెల్ పరిధిలో ఇల్లు వాణిజ్య భవనాలు నిర్మించడం ఆందోళన కలిగిస్తుందని గ్రామస్తులు మండిపడుతున్నారు. చెరువుల సహజ జల నిల్వ సామర్థ్యం తగ్గిపోతుందనే నిపుణుల హెచ్చరిక, సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమదారులు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు అమీన్పూర్ గ్రామస్తులు,పెద్ద చెరువు నాళాలు పూర్తిగా కబ్జాకు గురవుతుందని తక్షణమే కాలువను యధావిధిగా చేపట్టాలని తెలిపారు.

# "మెకానికల్ బాజా సే ఇండియా

# డైనమిక్ పోటీల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి..)

ప్రదర్శనలు చేశారు యం బాజా సహ-కన్వీనర్ శ్రీమతి లలితా పాత్ర గారు మాట్లాడుతూ,"విద్యార్థి జట్లు ఒకే రోజు టెక్నికల్ ఇన్స్పెక్షన్లు, కాస్ట్, వాలిడేషన్, సస్టైనబిలిటీ, ఇన్నోవేషన్ వంటి స్టాటిక్ ఈవెంట్లను సమర్థంగా నిర్వహించడంతో పాటు స్లెడ్ పుల్, మానెటవేరాబిలిటీ, సస్పెన్షన్ & ట్రాక్షన్ వంటి డైనమిక్ పరీక్షలను సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించామని చెప్పారు. టెక్నికల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా భద్రతా తనిఖీల కోసం జట్లు తమ వాహనాలను నిర్దేశిత నియమాల ప్రకారం పరిశీలించిన అనంతరం సాయంత్రం వరకు 36 జట్లు టెక్నికల్ ఇన్స్పెక్షన్ను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు బ్రేక్ టెస్ట్ టెక్నికల్ ఇన్స్పెక్షన్ పూర్తి చేసిన జట్లు బ్రేక్ టెస్ట్కు అర్హత సాధించాయి. 100 అడుగుల దూరంలో 40 కిమీ/గం వేగంతో వాహనం నడిపి, ఫినిష్ లైన్ వద్ద నాలుగు చక్రాలనూ లాక్ చేయడం ఈ పరీక్షలో ముఖ్య ప్రమాణం. రెండో రోజు ముగిసే సమయానికి 17 జట్లు బ్రేక్ టెస్ట్ను విజయవంతంగా పూర్తి చేసి తదుపరి డైనమిక్ ఈవెంట్ల లోనికి ప్రవేశించాయి. భద్రతా తనిఖీలు పూర్తి చేసిన జట్లు స్లెడ్ పుల్, యాక్సిలరేషన్, యుక్తి, సస్పెన్షన్ మరియు ట్రాక్షన్ వంటి డైనమిక్ ఈవెంట్లలో పాల్గొన్నాయి. ద్రోణాచార్య ఫ్యాకల్టీ అడ్వైజర్ల అవార్డు కోసం నిర్వహించిన గ్రూప్ చర్చల అనంతరం ఎంపికైన అధ్యాపకులకు ఈరోజు ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా బాజా సే ఇండియా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి శ్రీ జతిన్ గార్గ్ గారు మాట్లాడుతూ, "మెకానికల్ బాజా సే ఇండియా లో పాల్గొనే అన్ని జట్లకు కొత్త హోండా జి ఎక్స్ 430 ఇంజిన్ను పరిచయం చేయడం ఆనందంగా ఉంది. హోండా ఇండియా పవర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ విద్యార్థులకు సబ్సిడీ ధరలో ఈ ఇంజిన్ను అందిస్తోంది. 425 సీసీ సామర్థ్యంతో కూడిన జిఎక్స్430 జిఎక్స్ఇంజిన్ 3600 ఆర్ పి ఎం ఆర్ పి ఎంవద్ద 12.87 హెచ్ పి హెచ్ పి శక్తిని, 2500 ఆర్ పి ఎం ఆర్ పి ఎం వద్ద 27.7 ఎన్.ఎం గరిష్ఠ టార్క్ను అందిస్తుంది. ఇది ఎన్.ఎంఆఫ్-రోడ్ పరిస్థితుల్లో అద్భుత పనితీరు, దీర్ఘకాలిక నమ్మకాన్ని కల్పిస్తుంది. విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సూత్రాలను వాస్తవ ప్రపంచ ఇంజనీరింగ్ పరిష్కారాలుగా మార్చగలరని మేము విశ్వసిస్తున్నాము," అని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ డాక్టర్ లక్ష్మి ప్రసాద్, శ్రీ బాలాజ్ సుబ్రమణ్యం, చెర్మన్, ఆర్గనైజింగ్ కమిటీ, డాక్టర్ కె.సి.వోరా, బాజా సే ఇండియా సలహాదారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ బాధ్యత గల ప్రతిపక్ష నేత గా దేశ ప్రజల సంక్షేమం కోసం విలువైన పార్లమెంట్ సాక్షిగా సలహాలు ఇస్తున్నారు

**రాహుల్ గాంధీ సలహాలు ప్రధాని మోడీ వింటున్నారు... కానీ అమలు చేయడం లేదు**

**కరోనా,డిల్లీ పొల్యూషన్ విషయం లో రాహుల్ గాంధీ సూచనలను ప్రధాని మోడీ లెక్కచేయలేదు**

**డిల్లీ లో మీడియా సమావేశం లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రాహుల్ గాంధీ భారతదేశంలో బాధ్యత గల ప్రతిపక్షనేతగా విలువైన సలహాలు సూచనలు ప్రభుత్వానికి ఇస్తున్నారని ఆయన సలహాలను మోడీ పట్టించుకోవడంలేదని జగ్గారెడ్డి అన్నారు.దేశం లో కరోనా రావడానికి ముందే రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వాన్ని అలెర్ట్ చేశాడు.విదేశాల నుండి ఇండియా వచ్చే వారి పై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి మోడీ రాహుల్ గాంధీ గారి సూచనలు విన్నాడు కానీ అమలు చేయలేదు.తర్వాత ఏమైందో మనం అంతా చూశాం. రెండేళ్ల పాటు దేశం మొత్తం కరోనా కారణంగా ఇబ్బంది పడ్డాం.డిల్లీ లో పెరుగుతున్న కాలుష్యం పై సైతం ఒక బాధ్యత గల ప్రతిపక్ష నాయకుడు గా పార్లమెంట్ లో మాట్లాడుతున్నాడు, అవసరమైన సూచనలు చేస్తున్నాడు. డిల్లీ లో పెరుగుతున్న కాలుష్య నివారణకు రాహుల్ గాంధీ ఇస్తున్న సూచనలను ప్రధానమంత్రి వింటున్నాడు. కానీ అమలు చేయడం లేదు. ప్రతిపక్ష నాయకుడిగా దేశ ప్రజల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ ఎప్పటికప్పుడు తన సలాహాలు, సూచనలు ఇస్తున్నారు. కానీ వాటిని అమలు చేయడం లో ప్రధాన మంత్రి మోడీ ఫెయిల్ అవుతున్నారు అని జగ్గారెడ్డి అన్నారు.

# సబ్ స్టేషన్ లో బ్యాటరీ దొంగలించిన వ్యక్తుల అరెస్టు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని మిర్జాపూర్ బి గ్రామ శివారులో గల విద్యుత్ సబ్ స్టేషన్లో బ్యాటరీలను దొంగలించిన వ్యక్తులపై కేసు నమోదు అయింది. ఇందుకు సంబంధించి హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మిర్జాపూర్ బి గ్రామ శివారులో గల విద్యుత్ సబ్ స్టేషన్ లో ఈనెల 20వ తేదీన ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బ్యాటరీలను దొంగలించారు. ఈ విషయమై ఆ శాఖ ఏఈ అర్జున్ హద్నూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగానే శుక్రవారం మండలంలోని గంగ్వార్ చౌరస్తాలో ఎస్ఐ సుజిత్ తన సిబ్బందితో కలిసి వాహనాల చేస్తున్న క్రమంలో ఓ ఆటోలో దిగిన ఇద్దరు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని పట్టుకొని విచారించారు. దీంతో మీర్జాపూర్ బి విద్యుత్ సబ్ స్టేషన్ లో బ్యాటరీలను దొంగలించినట్టు విచారణలో తేలిందని ఎస్ఐ సుజిత్ తెలిపారు. దొంగలించిన ఏడు బ్యాటరీలను స్వాధీనం చేసుకొని నిందితులకు అరెస్టు చేసినట్టు ఎస్సై సుజిత్ తెలిపారు. దొంగలించిన బ్యాటరీల విలువ రూ. 35వేలు ఉంటుందని తెలిపారు.

# గోవా నుంచి హైదరాబాద్ కు తరలిస్తున్న హైడ్రోపోనిక్ గంజా పట్టివేత




**మునిపల్లి, మేజర్ న్యూస్ :**

గోవా నుండి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న హైడ్రోపోనిక్ గంజాను మెదక్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గోవా నుంచి తెలంగాణ రాష్ట్ర సరిహద్దుమీదుగా హైదరాబాద్ కుగుట్టు చప్పుడుకాకుండా హైడ్రోపోనిక్ గంజాను తరలిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ అధికారులకు సమాచారం అందింది. దీంతో శుక్రవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ టోల్ ప్లాజా వద్ద ప్రొహిబిషన్, ఎక్సైజ్ డైరెక్టర్ షానవాజ్ కాసిమ్ ఐఎఎస్ ఆదేశాల మేరకు మెదక్ డీసీ జె. హరి కిషన్ పర్యవేక్షణలో ఏసీ జి. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్ రావు నేతృత్వంలో మెదక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సును ఆపి తనిఖీ చేయగా అందులో కేరళకు చెందిన బ్రెయిన్ బాబు అనే వ్యక్తి వద్ద 86గ్రాముల హైడ్రోపోనిక్ గంజా ఉన్నట్లు గుర్తించారు. నిందితుడు వృత్తిరీత్యా ఈవెంట్ ఆర్గనైజర్‌గా పనిచేస్తూ, పార్టీల కోసం ఈ మత్తు పదార్థాన్ని తరలిస్తున్నట్లు అధికారులు వివరించారు. ఈ మేరకు నిందితుడిపై ఎన్‌డిపీఎస్ చట్టం 1985 కింద కేసు నమోదు చేయడంతో పాటు ఈ ముఠా వెనుక ఉన్న ఇతర వ్యక్తులపై దర్యాప్తు వేగవంతం చేసినట్లు అధికారులు తెలిపారు.

### హైడ్రోపోనిక్ గంజా ప్రత్యేకత

సాధారణ గంజాయికి భిన్నంగా మట్టి లేకుండా నీరు, పోషకాల సహాయంతో గదుల్లో ప్రత్యేక పద్ధతిలో పండించబడే ఈ రకం గంజాలో మత్తును కలిగించే టీహెచ్‌సీ శాతం అధికంగా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన 86గ్రాముల హైడ్రోపోనిక్ గంజా విలువ సుమారు రూ. 3.5 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అంటే గ్రాముకు దాదాపు రూ. 4,000 ఉంటుందన్నారు. ఈ తనిఖీలో సీఐ గాంధీ నాయక్, ఎస్ఐ బి. యాదయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎం.డి. అలీమ్, కానిస్టేబుళ్లు అమ్మతుల్ కరీమ్, రామారావు నాయక్, ఎం. గోపాల్, వివేక్, ముజమ్మిల్, వి. కావ్య తదితరులు ఉన్నారు.రి

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**మునిపల్లి మేజర్ న్యూస్ :**



రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మండలంలోని బుదేరాలో మాజీ ఎంపీపీ రాజేశ్వర్ రావు గ్రామ సర్పంచ్ మల్లేశం తో కలిసి సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెలను అభివృద్ధిచేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. అందుకు మంత్రి దామోదరరాజనర్సింహ్మా సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సయ్యద్ఇస్మాయిల్ పటేల్ , కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రహీం, యూత్ అధ్యక్షుడు రాముయాదవ్, వార్డు సభ్యుడు హాజీ, నాయకులు రాంరెడ్డి,కిరణ్ తదితరులుపాల్గొన్నారు.

# నారాయణ హై స్కూల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్**

**నారాయణ స్కూల్ ముందు ధర్నా**



**పటాన్ చెరు మేజన్ న్యూస్....**

నారాయణ హై స్కూల్ యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కింది దొడ్డి సతీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని నందిగామ శివారులో గల నారాయణ స్కూల్లో గురువారం 10వ తరగతి విద్యార్థి పై చేయి చేసుకోవడంపై శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థి ప్రదేయ్ విదేశ్ స్నానం చేస్తూ కొంచెం లేట్ అయ్యిందనే చిన్న కారణంతో దద్దులు వచ్చే విధంగా కొట్టడం దారుణమని, కక్షపూరితంగా ఆ విద్యార్థిని ఇబ్బందులకు గురి చేయటం దారుణం అన్నారు. విద్యార్థి తల్లి స్వయంగా వచ్చి నేరుగా పోలీస్ స్టేషన్ వెళ్లి కేసు పెట్టిన పోలీసులు ఇప్పటివరకు స్కూల్ యాజమాన్యం పైన్ చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. కాబట్టి విద్యార్థులను చిత్రహింసలు పెడుతున్న నారాయణ స్కూల్ యాజమాన్యం పైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఆ విద్యార్థిని కొట్టిన నారాయణ స్కూల్ వార్డెన్ పైన కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధిత విద్యార్థి పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ , జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మణ్ జిల్లా కమిటీ సభ్యులు కెవిఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**విచారణ చేపడతాం...**

**మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్**

నారాయణ స్కూల్లో విద్యార్థి పై చేయి చేసుకున్న ఘటనపై మండల విద్యాధికారి నాగేశ్వరరావు నాయక్ శుక్రవారం స్కూల్ కి వెళ్ళారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి తల్లి బి డి ఎల్ భానుర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని వారి నుంచి వచ్చే రిపోర్టు అనంతరం విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# అతి త్వరలో మార్క్స్ నగర్ మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

## మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన



**పటాన్చెరు మేజర్ న్యూస్**

జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండలగూడ మార్క్స్ నగర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న మురుగునీటి సమస్యకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో శాశ్వత పరిష్కారం చూపెట్టబోతున్నట్లు రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ తెలిపారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఉన్నతాధికారులతో కలిసి మార్క్స్ నగర్ కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను వారికి ప్రత్యక్షంగా వివరించారు. కాలనీలో సుమారు 500 పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనం కొనసాగిస్తున్నాయని.. అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టకపోవడం మూలంగా ప్రజలు నిరంతరం ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ములుగు నీరు ఇళ్లలోకి ప్రవహించి ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని ఇటీవల స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని.. నూతన అంతర్గత కాలువల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. ఎందుకు అనుగుణంగానే వాటర్ వర్క్స్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో సమస్యకు శాశ్వత పరిష్కారం. చూపెట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రావు, ఏఈ అరుణ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం





**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డిలోని తారా ప్రభుత్వ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ సహకారంతో జాతీయ సేవా పథకం మరియు మేరా యువ భారత్, సంగారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ మరియు జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. యువతను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం, సామాజిక సమస్యలపై యువతరంలో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఈ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించామని వారు తెలిపారు. ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "భారత ప్రజాస్వామ్యంపై ఎమర్జెన్సీ ప్రభావం" అనే అంశంపై యువత తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, మానవ హక్కుల ప్రాముఖ్యతను వారు విశదీకరించారు. సంగారెడ్డి జిల్లాలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం తొలిసారిగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. జిల్లా స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో విజేతలైన ఐదుగురు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అవుతారని, అక్కడ విజయం సాధించిన వారు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో పాల్గొనే అవకాశం పొందుతారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 18 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతలో 400 మందికి పైగా నమోదు చేసుకోగా, అందులోంచి ఎంపికైన 62 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జడ్జీలుగా సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అఖిలేష్ రెడ్డి, లా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ శ్రీలత, యువజన అధికారి శశాంక్, కళాశాల ప్రొఫెసర్ పి. సుజాత వ్యవహరించారు. కార్యక్రమంలో మై భారత్ సంగారెడ్డి అధికారి కిరణ్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్నా, డాక్టర్ వల్లి సౌభాగ్యం, ఉమామహేశ్వరి, కళాశాల అధ్యాపక బృందం, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్, జిల్లాలోని వివిధ కళాశాలల విద్యార్థులు మరియు యువత పాల్గొన్నారు.



## మహిళా సమాఖ్య భవన నిర్మాణం కొరకు ,భూమి పూజ.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలో మహిళ సమాఖ్య భవన నిర్మాణం కొరకు ,శుక్రవారం నాడు, భూమి పూజ నిర్వహించినారు .ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం ప్రభుత్వము రూపాయలు 10 లక్షలు మంజూరు చేసినట్లు, సర్పంచ్ ఎం రవీందర్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం రవీందర్, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు ,శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ , దిగంబర రావు, నరసింహ గౌడ్, గ్రామస్తులు ,పాల్గొన్నారు.

## ముగిసిన వార్డ్ సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని ఆదర్శ పాఠశాలలో మండల అధికారుల ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న పలు గ్రామాల వార్డు సభ్యుల రెండవ విడత శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూవార్డు సభ్యులందరు తమ తమ వార్డులకే పరిమితం కాకుండా గ్రామంలో తిరుగుతూ గ్రామ సమస్యలను సర్పంచ్, ఉప సర్పంచ్ పై అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించేలా తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని వారికి సూచించారు. ఈయొక్క కార్యక్రమంలో మండల వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## స్వయం పరిపాలన దినోత్సవంలో పాల్గొన్న మండల విద్యాధికారి శంకర్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

శుక్రవారం రోజున సదాశివపేట మండలములోని ఆత్మకూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం లో మండల విద్యాధికారి ఎన్. శంకర్ పాల్గొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా కలెక్టర్ గా డి. స్వాతి, డిఈవో గా స్పందన, ఎంఈవో గా హరిక, కాంప్లెక్స్ హెచ్ఎం గా ఆర్. రుషి, హెచ్. ఎం గా వై. వర్షిని. మిగతా కొందరు విద్యార్థులు టీచర్స్ గా వ్యవహరించారని తెలిపారు, అనంతరం ముగింపు కార్యక్రమం పాఠశాల హెచ్. ఎం. నాగరాణి అధ్యక్షతన జరిగిందని, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నిఖిత బింబాచారి హజరై, విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలని, బాగా చదివి, సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆదర్శ కమిటీ చైర్మన్ అమృతమ్మ, టీచర్స్ ఉమాదేవి, రమేష్ కుమార్, ప్రభాకర్ రెడ్డి కరామతుల్లా, టీచర్స్ యూనియన్ నాయకులు ప్రవీణ్, శ్రీనివాస్, సిఆర్పిలు మల్లేశం, రాజేశ్వర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్. శంకర్ తెలిపారు.



# ఏఐతో నైపుణ్యాభివృద్ధి, కొత్త అవకాశాలకు బాటలు

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు రాజేంద్ర కుమార్ పాత్రో



**పటాన్ చెరు మేజర్ న్యూస్...**

కృత్రిమ మేధస్సు (ఏఐ) తరచుగా ఉద్యోగాలను పునర్నిర్మించే విఘాతకరమైన శక్తిగా పరిగణిస్తున్నప్పటికీ, ఇది ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధికి కొత్త అవకాశాలను కూడా తెరుస్తుందని హైదరాబాదులో సైయంట్ సీనియర్ ఉపాధ్యక్షుడు, ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ గ్లోబల్ డెలివరీ హెడ్ రాజేంద్ర కుమార్ పాత్రో అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం 'ఏరోస్పేస్ పరిశ్రమ పురోగతి, ధోరణి, ఉద్భవిస్తున్న అవకాశాలు' అనే అంశంపై శుక్రవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. తన ప్రసంగంలో, వర్ధమాన ఏరోస్పేస్ ఇంజనీర్లు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఆటోమేషన్ ను స్వీకరించాలని పాత్రో ప్రోత్సహించారు. సరైన సాధనాలు, పరిణతితో కూడిన విద్యార్థులు ఉత్పత్తి రూపకల్పన, ఇంజనీరింగ్ వర్క్ ఫ్లోలను గణనీయంగా మెరుగుపరచడానికి ఏఐని ఉపయోగించుకోగలరని చెప్పారు. ఏఐ ప్రాథమికంగా సీఏడీ నమూనాల సృష్టిని మార్చగలదా అనే ప్రశ్నను కూడా లేవనెత్తుతున్నాయన్నారు. వాణిజ్య విమానాల పరిణామం, ప్రస్తుత వాతావరణం, భవిష్యత్తు పోకడలు, కీలక సవాళ్లు వంటి అంశాలపై పాత్రో మాట్లాడుతూ ప్రపంచ ఏరోస్పేస్ పరిశ్రమపై లోతైన అవగాహనను కల్పించారు. విమాన ఇంజిన్లు, నిర్మాణాలు, వ్యవస్థలు, ఇంటీరియర్స్, ఏవియానిక్స్, నిర్వహణ, మరమ్మతు, ఓవర్ హాల్ (ఎంఆర్వో) వంటి ప్రధాన రంగాల గురించి ఆయన చర్చించారు. భారతదేశంలో పెరుగుతున్న విమానయాన రంగాన్ని ప్రస్తావిస్తూ, 2030 నాటికి మనదేశంలోని విమానాల సంఖ్య రెట్టింపు కావచ్చని ఆయన జోస్యం చెప్పారు. దేశవ్యాప్తంగా విస్తరించిన ఎంఆర్వో సామర్థ్యాలకు బలమైన డిమాండ్ ఏర్పడుతుందని పాత్రో అంచనా వేశారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, కోర్ ఇంజనీరింగ్ పరిజ్ఞానాన్ని ప్రోగ్రామింగ్, ఆటోమేషన్ నైపుణ్యాలు, ఏఐ సాధనాల పరిచయంతో కలపడం యొక్క ప్రాముఖ్యతను సైయంట్ ఉపాధ్యక్షుడు నొక్కి చెప్పారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించాలని విద్యా సంస్థలకు ఆయన సూచించారు. చదువుకుంటున్న సమయంలోనే విద్యార్థులు అర్థవంతమైన పారిశ్రామిక శిక్షణను కూడా పొందాలని ప్రోత్సహించారు. తొలుత, గీతం కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి అతిథిని స్వాగతించి, సత్కరించారు. ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ స్వాగతోపన్యాసం చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాయి కిషోర్ జుజ్జువరపు కార్యక్రమ సమన్వయంతో పాటు వందన సమర్పణ కూడా చేశారు. ఈ ఆతిథ్య ఉపన్యాసం విలువైన పరిశ్రమ అంతర్దృష్టులను అందించడమే గాక, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ రంగంలో ఉద్భవిస్తున్న అవకాశాల కోసం సిద్ధం కావడానికి విద్యార్థులను ప్రేరేపించింది.



## జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడి గా కరణం సందీప్



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడుగా సదాశివపేట మండలం తంగేడుపల్లి గ్రామానికి చెందిన కరణం సందీప్ ను నియమిస్తూ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఉత్తర్వులు జారీచేసారు. అనంతరం కరణం సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నాపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వనికి,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,టిజిఐఐసి చెర్మెన్ నిర్మల జగ్గారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవాలందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మోడల్ స్కూల్ పోతుల బొగుడలో ,వీడ్కోలు సమావేశం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలం పోతుల బొగుడ శివారులో గల ,తెలంగాణ మోడల్ స్కూల్లో ,శుక్రవారం నాడు, 9,వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ,పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ,వీడ్కోలు సమావేశము ఏర్పాటు చేసినట్లు, ప్రిన్సిపాల్ ఎం దిన తెలిపినారు. పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు సరదాగా కొన్ని ఆటల పోటీలు నిర్వహించినారు . ప్రిన్సిపాల్ దీన మాట్లాడుతూ! విద్యార్థులు ఎలాంటి భయము, ఒత్తిడి, నిరుత్సాహం ,లేకుండా పరీక్షలు చక్కగా రాసి ,పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.(విద్యార్థి దశ జీవితంలో మరుపురాని దశ) అన్నారు .పదో తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం దీనతో పాటు, ఉపాధ్యాయ బృందము, సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ బేకరీ ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి గీతా నగర్ 13వ వార్డు లో ఆర్ఆర్ బేకర్స్ ని మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షఫీ ప్రారంభించారు. పుట్టినరోజు పెళ్లిరోజు వివిధ పార్టీలకు అన్ని రకాల కేక్స్, చాక్లెట్స్, పార్టీ డెకరేషన్ ఐటమ్స్ మా దగ్గర లభిస్తాయని బేకరీ యజమాని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డ్ కౌన్సిలర్ వీణ కిరణ్ మాట్లాడుతూ వ్యాపారం లాభాసాటిగా జరగాలని ఆమె ఆకాంక్షించారు. కాంగ్రెస్ నాయకులు కోట మహేందర్ రెడ్డి బేకరీ యజమాని రాజశేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేకరీ వ్యాపారం లాభాల బాటలో నడవాలని వ్యాపారం వృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



## నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి...

**దుబ్బాక మేజర్ న్యూస్...**



నియోజక వర్గంలోనిరాయపోల్ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు మంగలి గోపాల్ వరలక్ష్మి నూతన గృహప్రవేశానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గృహ యజమానికి నూతన వస్త్రాలు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులు సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి దౌల్తాబాద్ రాయపోల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పట సుధాకర్, యువ నాయకులు జాల దుర్గాప్రసాద్ ముదిరాజ్, కిష్టారెడ్డి, రాయపోల్ సర్పంచ్ మహమ్మద్ అప్సర్, సోలిపేట ప్రసాద్ రెడ్డి గార్లు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, చెక్కుల పంపిణి కార్యక్రమం.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండల కేంద్రంలోని, రైతు వేదికలో, శుక్రవారం నాడు కళ్యాణ లక్ష్మి -షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగినది .54 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూపాయలు 100116-00 చొప్పున, 54 మందికి ,రూపాయలు 54 06264బ00 ల చెక్కులు పంపిణీ చేసినారు .రమేష్ జోషి మాట్లాడుతూ! సంక్షేమ పథకాలన్నీ ,పార్టీ భేదం లేకుండా, ప్రజలకు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు .ఆత్మకమిటి అధ్యక్షులు కచూర్ రావు మాట్లాడుతూ! షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి పేదలకు ఒకవరం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జంగేశ్వర్ , డిప్యూటి తహసిల్దార్ చంద్రశేఖర్ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ జోషి, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, శివ చరణ్, నవీన్ కుమార్ గౌడ్ ,వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# చేర్యాల మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ , కౌన్సిలర్ల పదవి స్వీకరణ.

## ముఖ్య అతిథిగా జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి.



**చేర్యాల మేజర్ న్యూస్ ....**

చేర్యాల మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లు మరియు కౌన్సిలర్ల పదవి స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా నూతన చైర్మన్ మరియు వైస్ చైర్మన్‌లకు అధికారులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కౌన్సిలర్లు కూడా పదవీ ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, చేర్యాల పట్టణ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని నిలబెటు ్టకుంటూ పారదర్శక పరిపాలన అందించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవ ంతంగా చేరవేయాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, శుభ్రత, నీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.

# శభాష్ గూడెం సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.

**చేర్యాల మేజర్ న్యూస్ .....**



చేర్యాల మండలం శభాష్ గూడెం గ్రామ సర్పంచ్ మేరబొయిన శ్రీశైలం తండ్రి మేరబొయిన నర్సయ్య శుక్ర వారం రోజున అనారోగ్యంతో మృతి చెందగా ,విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలిపారు. పరామర్శ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చేదిద్దేందుకు కృషి చేస్తా.....



**మద్దూర్/మేజర్ న్యూస్....**

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని మద్దూరు గ్రామ సర్పంచ్ దామెర మల్లేశం అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దామెర మల్లేశం అధ్యక్షతనగా గ్రామసభ సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని దానివల్ల ప్రజలకు కలిగే అనారోగ్యాలపై గ్రామ ప్రజలకు వివరించారు. ప్లాస్టిక్ ను నిర్మూలించేందుకు గ్రామ సభలో ప్రతిజ్ఞ చేసి గ్రామసభ తీర్మానాన్ని చేపట్టారు. అంతకుముందు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామసభ దృష్టికి గ్రామస్తులు తీసుకువచ్చారు. దీనిపై గ్రామ సర్పంచ్ దామెర మల్లేష్ స్పందించి గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని వివరించారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సమావేశంలో మండల ఇన్చార్జి ఎంపీఓ గ్రామపంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు, ఏటీఎం ఖాత ప్రకాశం, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని యువకుని ఆత్మహత్య.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

ఇంట్లో దూలానికి ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మద్దూరు మండలంలోని లద్నూర్ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. మద్దూర్ ఎస్సై ఆసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆలేటి మహేష్ అనే యువకుడు తల్లిదండ్రులతో కలిసి హైదరాబాదులో నివాసం ఉంటున్నాడని శుక్రవారం ఉదయం సుమారు తొమ్మిదిన్నర గంటల సమయంలో కటింగ్ చేసుకోవడానికి వెళుతున్నానని ఇంట్లో వాళ్లకు చెప్పి బయటికి వెళ్లినట్లు తెలిపారు. చాలా సమయం అయినప్పటికీ తాను తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా మహేష్ స్పందించకపోవడంతో కుటుంబ సభ్యులు లద్నూర్ గ్రామానికి చెందిన బాల్ నర్సయ్య తాడూరి సత్తయ్యలకు సమాచారం అందించినట్లు తెలిపారు. దీంతో ఇరువురు వ్యక్తులు మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఇంటికి వెళ్లి చూడగా గదిలో దూలానికి చీరతో ఉరివేసుకొని మృతి చెందిన స్థితిలో కనిపించినట్లు తెలిపారు. నూతడు గత ఆరు సంవత్సరాలుగా మానసిక అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవాడని అదే కారణంగా మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్టు తెలిపారు. యువకుడి మృతి పై ఎలాంటి అనుమానాలు లేనట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలిపారు.

# చేర్యాల రెవెన్యూ డివిజన్ లక్ష్యంగా తీర్మానాలు చేయండి

## చేర్యాల పట్టణ ప్రజలే పాలకవర్గానికి అధిష్టానం

## నేను చేర్యాల గేటెడ్ కమ్యూనిటీకి ప్రధాన చౌకీదారుడిని

## జేపీసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్

**చేర్యాల :**

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడమే ఏకైక లక్ష్యంతో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ పాలకవర్గం తీర్మాణం చేసి ప్రభుత్వానికి అందజేయాలని జేపీసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ సూచించారు. శుక్రవారం జేపీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలు కలిపి 45మంది అభ్యర్థులు పోటీలో పాల్గొన్నారని, కేవలం 12 మందిని మాత్రమే కౌన్సిలర్లను పరిపాలన కోసం పంపించారన్నారు. ఆయా పార్టీలు బీఫాములు ఇచ్చినప్పటికీ 12 మందిని మాత్రమే ఆచితూచి ఏరి కోరి కౌన్సిలర్లు గా ఎన్నుకున్నారు. కాబట్టి ప్రజలే మీకు అధిష్టానం అని భావించి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఆకాంక్షను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంత ప్రజల ఆశయం కోసమే పని చేయాలి తప్ప మీ పార్టీల ప్రయోజనం కోసమే, మీ నాయకుల మెప్పు కోసమో పనిచేయకూడదని సూచించారు. అందులో భాగంగానే ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్ష అయినటువంటి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం మొదటి కౌన్సిల్ సమావేశంలోనే తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు. అలాగే చేర్యాల పట్టణానికి ల్యాండ్ మార్కు అయినటువంటి పట్టణం నడిబొడ్డున గతంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ స్థలంలోనే మున్సిపల్ కార్యాలయాన్ని నిర్మించాలని, అంతేకాకుండా నిజాం ప్రభుత్వం నుండి ఉన్నటువంటి ఆస్పత్రిలో బస్తీ దవాఖాన గా మార్చి కొనసాగించాలన్నారు. గత పాలకవర్గంలో జరిగినటువంటి తప్పిదాలను సరిదిద్దే క్రమంలో ఉపాధి కోల్పోయిన చిరు వ్యాపారుల కుటుంబాలు చిన్న భిన్నం అయ్యారని, వారికి పునరావసం కల్పించడానికి షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించాలని కోరారు. మేము ఎలాంటి జీతభత్యాలు కానీ గౌరవ వేతనాలు లేకుండా స్వయం ప్రకటిత చౌకీదర్ నని అన్నారు. ఎలాంటి భేషాజాలకు అనుమానాలకు తావులేదని మా చివరి ఊపిరి ఉన్నంతవరకు చేర్యాల ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష కోసం ఆత్మగౌరవం కోసం పనిచేస్తానని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలతోటి సంబంధం ఉన్నటువంటి రాజకీయ పార్టీలు, నాయకులు ఈ ప్రాంతాన్ని విస్మరిస్తే ఎంతటి వారినైనా జేపీసీ ప్రశ్నిస్తుందని పేర్కొన్నారు. రేపటి రోజుల్లో జేపీసీని మరింత పటిష్ట పరిచి 2026 లోపు రెవెన్యూ డివిజన్ సాధించడం కోసం మడమ తిప్పని పోరాటం చేస్తున్నామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు జేపీసీలో భాగస్వాములై కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేపీసీ ప్రతినిధులు అందె అశోక్, అందె బీరయ్య, బుట్టి సత్యనారాయణ, తాడెం వెంకట స్వామి, సుందరగిరి భాస్కర్, ఈరి భూమయ్య, బోదాసు మైసయ్య, రామగళ్ల నరేష్, బెల్లపు నరేష్, ఉప్పల రాములు, గుండె ఉదయ్, పిల్లి చంద్రం, పోలోజు వెంకటాద్రి, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

## దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక మేజర్ న్యూస్....**

నియోజక వర్గంలోని రాయపోల్ మండలంలో అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

అకాల వర్షాలకు పంటలు నష్టపో యిన రైతులను ఆదుకుంటామని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. రాయపోల్ మండలం కేంద్ర పరిధిలోని ఇటీవలే కురిసిన అకాల వర్షానికి పంట నష్టన్నీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పర్యటించి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు చేతి కందిన పంట నష్టపోవడం ఎంతో బాధాకరమని మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న పొద్దుతిరుగుడు పువ్వు బీర్నీస్ పంటలు దెబ్బతిన్నాయనిదీంతో రైతులకు నష్టం జరిగిందని రైతులు ఆధైర్య పడవద్దని వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా నష్టపోయిన రైతులు నమోదు చేయించుకోవాలని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, రాయపోల్ మండల అధ్యక్షులు తప్పట సుధాకర్, దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, కిష్టారెడ్డి,యువ నాయకులు జాల దుర్గాప్రసాద్ ముదిరాజ్, తిమ్మకపల్లి సర్పంచ్ అశోక్ రెడ్డి, సయ్యద్ నగర్ సర్పంచ్ మహమ్మద్ అప్సర్,రామారం సర్పంచ్ ఉషిగారి స్వామి, విజయభాస్కర్ రెడ్డి, రెడ్డబోయిన గోపాల్, యాదవ రెడ్డి, ఉషానగళ్ళ స్వామి ఎలుక కృష్ణ, యూసుఫ్ చిన్న మాసంపల్లి లక్ష్మారెడ్డి వెంకట్ రెడ్డి మల్లారెడ్డి నరసింగరావు ఇప్ప మల్లేష్, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లికి చేరుకున్న మహా పాదయాత్ర.....



**కొమురవెల్లి/సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

సనాతన ధర్మ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సద్గురు మహాదేవ్ స్వామిజీ అన్నారు ఆది జగద్గురు రేణుకాచార్య జయంతి సందర్భంగా కర్ణాటక మహారాష్ట్ర నుంచి తెలంగాణలోని వివిధ గ్రామాల నుంచి 1000 మందితో ప్రారంభమై మహా పాదయాత్ర శుక్రవారం రోజున జిల్లా పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి కి చేరుకుంది ఈ సందర్భంగా పాదయాత్రగా వచ్చిన భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ధర్మసభలో సద్గురు మహాదేవ్ స్వామి మాట్లాడుతూ

నేడు యాదాద్రి భువనగిరి జిల్లా కొలనుపాక క్షేత్రంలోని ఆది జగద్గురువులు రేణుకాచార్య జయంతిని పురస్కరించుకొని మహా పాదయాత్ర ప్రారంభించినట్లు తెలిపారు. జగద్గురు రేణుక చార్యులు కొలనుపాక పుణ్యక్షేత్రంలోని అన్ని కులాలకు చెందిన 18 మఠాలను స్థాపించినట్లు తెలిపారు. జయంతి సందర్భంగా సోమనాథ స్వయంభు లింగ దర్శనం కోసం ధర్మ ప్రియులైన భక్తులు కర్ణాటక మహారాష్ట్ర నుంచి తెలంగాణ రాష్ట్ర మీదుగా కొలనుపాక వెళ్లినట్లు తెలిపారు .గోసంరక్షణకు అందరు నడుము బిగించాలని తెలిపారు.మాతృదేశంను తల్లిదండ్రులను దైవంతో సమానంగా ఆరాధించాలని, మనిషికి ధ్యానంతోనే ప్రశాంతత కలుగుతుందన్నారు.ప్రతి జీవిలో పరమాత్ముని దర్శించుకోవాలన్నారు. మహాదేవ్ స్వామీజీని వీరశైవ లింగాయత్ సభ్యులు మరియు కొమరవెల్లి దేవస్థానం అర్చకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ , మల్లికార్జున స్వామి ఆలయ స్థానాచార్యులు పడిగన్న గారి మల్లయ్య ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అర్చక ఉద్యోగ సంఘం అధ్యక్షుడు పడిగన్న గారి ఆంజనేయులు ఆలయ అర్చకులు మహాదేవుని భాస్కర్, వినయ్ కుమార్ ,రవి, మనోహర్ ,శివ ప్రసాద్, సూర్యకుమార్, శ్రీనివాస్, జగదీశ్వర్, శివకుమార్ తో పాటు కొమరవెల్లి లింగబలిజ సమాజం సభ్యులు పాల్గొన్నారు.

# పరీక్షల భయాన్ని వీడండి.. లక్ష్య సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలి

## ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మామిడాల శ్రీనివాస్

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**



పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను సాధించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మామిడాల శ్రీనివాస్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పీఎంశ్రీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.పరీక్షల సమయంలో పాటించాల్సిన పద్ధతులు,సమయ నిర్వహణ, ఒత్తిడిని ఎలా తగ్గించుకోవాలి వంటి అంశాలపై విద్యార్థులకు సూచనలు అందించారు.పరీక్షలకు ముందు సరైన ప్రణాళిక,పునశ్చరణ విధానం, ఆరోగ్యకరమైన ఆహారం తగిన నిద్ర అవసరమని తెలిపారు. ఎంఈఓ బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ ఎలాంటి కార్యక్రమాలు విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వార్షికోత్సవం.....

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....**



మండల కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో గురువారం రోజున 39 వ వార్షికోత్సవాన్ని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మహిళలు మంగళహారతులతో భారీగా తరలివచ్చారు.వైదిక నిర్వాహకులు వెంకటేశ్వర్లు పంతులు వేద మంత్రాలతో సామూహిక కుంకుమార్చన చేయించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు మహేషుని జనార్దన్ మాట్లాడుతూ ఆ భగవంతుడు అందరిని చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం స్వామి ఆలయ కమిటీ సభ్యులు గడ్డం.నర్సింలు, గడ్డం ఆంజనేయులు, సుతారి వెంకటేశం తో పాటు భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే.....



**మద్దూర్,మేజర్ న్యూస్....**

మద్దూర్ దూళ్మిట్ట మండలాలలోని ఆయా గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను దూళ్మిట్ట తహసిల్దార్ కార్యాలయంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది అన్నారు. ఎక్కడికి వెళ్లినా ఆడబిడ్డలు తులం బంగారం గూర్చి అడుగుతున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో పెళ్లయిన వెంటనే కళ్యాణ లక్ష్మి చెక్కులు అందేవని ప్రస్తుతం మాత్రం పెళ్లై పిల్లలు పుట్టిన తర్వాతనే కళ్యాణ లక్ష్మి అందుతున్నట్లు విమర్శించారు. ఆర్ గ్యారంటీలు అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న ఈజీఎస్ నిధులను వినియోగించుకోవాలన్నారు. వేసవికాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దూళ్మిట్ట తహసిల్దార్ శ్యామ్, మద్దూర్ ఆర్ఐ రమేష్, బిఆర్ఎస్ దూళ్మిట్ట,మద్దూర్ మండలాల అధ్యక్షులు మంద యాదగిరి, మేక సంతోష్ కుమార్, సర్పంచ్ లు గునుకుల లీలా జగన్మోహన్ రెడ్డి, నలగొప్పుల రేణుక రాములు, బర్మ రాజమల్లయ్య, చెట్కూరి కమలాకర్ యాదవ్, ధరావత్ రూపేష్ నాయక్, చొప్పరి రాము, మారెడ్డి నారాయణరెడ్డి, దాసారం బాలకృష్ణ, రమేష్ నాయక్, మాజీ జెడ్పిటిసి నాచగోని పద్మ వెంకట గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలత మల్లేశం, నాయకులు చొప్పరి సాగర్, సుందరగిరి పరుశరాములు, తాళ్లపల్లి బిక్షపతి, ఇమ్మడి సంజీవరెడ్డి, బదుగు సాయి, స్వర్గం లక్ష్మయ్య, భావండ్లపల్లి కృష్ణ, పోతరాజుల మధు, రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# హైకోర్టులో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డులపై విచారణ

## 30 ఏప్రిల్ 2026 వరకు గడువు పొడిగింపు

తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌లో, జీఓ 252, సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ పేర్కొంది. పిటిషనర్ తరపున ప్రముఖ న్యాయవాది అడ్వొకేట్ బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ కోర్టుకు వివరణ ఇస్తూ, జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు 2026 ఏప్రిల్ 30 వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేసింది. అలాగే, జీఓ 252, సవరించిన జీఓ 103 పై లేవనెత్తిన అభ్యంతరాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి వివరణ సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాల తర్వాతకు వాయిదా వేసింది. ఈ మధ్యంతర ఉత్తర్వులతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రిడిటెడ్ జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించవచ్చని పేర్కొంది. తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ ముహియుద్దీన్ అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడగింపును స్వాగతిస్తూ, ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని, జర్నలిస్టులకు న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# జెడ్పీహెచ్ఎస్‌లో బాలికల సాధికారతపై అవగాహన

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**




మండల కేంద్రంలో పిఎంశ్రీ పాఠశాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బాలికల సాధికారతపై శుక్రవారం రోల్ మాడల్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు. ఫిజియోథెరపీ డాక్టర్ భవ్య మాట్లాడుతూ బాలికలు విద్య, క్రీడలు,సాంకేతిక రంగాల్లో ముందంజలో ఉండాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఉన్న అడ్డంకులను అధిగమించి తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థినులకు ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవడం, ఉన్నత విద్యావకాశాలు, ప్రభుత్వ పథకాల వినియోగం వంటి అంశాలపై మార్గదర్శనం ఇచ్చారు. ఎంఈఓ బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని తెలిపారు. బాలికలు తమ ప్రతిభను వెలికితీసి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో ఢీకొని వ్యక్తి మృతి



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

ఆటో డికోని వ్యక్తీ మృతి చెందగా కుటుంబీకులు పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామం లో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు,పోలీసులు,కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రామతీర్థం గ్రామానికి చెందిన కుర్మ సాయిలు(58) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నడు. కాగా గురువారం గ్రామంలో పలు విందుల లో పాల్గొని మండల కేంద్రమైన పాపన్న పేట కు ఓద్విచక్ర వాహనం పై వెళుతున్న క్రమంలో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డి పేట మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ఓ ఆటో మండల కేంద్రమైన పాపన్న పేట నుండి స్వగ్రామానికి అతివేగంగా వెళుతున్న క్రమంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం పై ఉన్న సాయిలు కు డి కొనడంతో కిందపడి గాయాలు కావడంతో ఆటో చాలకుడు క్షతగాత్రుణ్ణి చికిత్స నిమిత్తం పాపన్న పేట ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించి ఇంటివద్ద వదిలి వెళ్ళగా రాత్రి నిద్రించిన మృతుడు శుక్రవారం ఉదయం నిద్ర లేవకపోవడంతో కుటుంబీకులు వెళ్ళి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గమనించి వెంటనే గ్రామస్తుల సహకారంతో పాపన్న పేట పోలీసులకు సమాచారం అందివ్వడంతో పాపన్న పేట పోలీసులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి మృతుడి భార్య నాగమణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా మృతుడికి భార్య నాగమణి ముగ్గురు కుమారులు ఉన్నారు. అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

# రెవెన్యూ శాఖను భ్రష్టు పట్టించింది బిఆర్ ఎస్ ప్రభుత్వమే...!



**-డీసీసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్**

**చిన్నకోడూరు, సూర్య మేజర్ న్యూస్ :**

బీఆర్ఎస్ పాలనలోనే రెవెన్యూ వ్యవస్థలో భారీగా అవినీతి, అక్రమాలు జరిగాయని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆరోపించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ..10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే హరీశ్ రావు ఏనాడు తహశీల్దార్ కార్యాలయాలను తనిఖీ చేయలేదని..అధికారం పోయాక తనిఖీలు చేపట్టడం సిగ్గు చేటన్నారు. సాదా బైనామా దరఖాస్తులు బీఆర్ఎస్ పాలనలోనే పెండింగ్ లో ఉన్నాయన్నారు. ధరణీ పేరుతో కెసిఆర్ కుటుంబం,బీఆర్ఎస్ నేతలు పేదల భూములు లాక్కొని,కోట్ల రూపాయల అవినీతి చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి అక్రమాలను సరి చేసి భూభారతిగా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రేస్ అసెంబ్లీ మాజీ కార్యదర్శి కల్లూరి నర్సింలు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి మహేందర్ రెడ్డి,కోరిమి రాజు ,ఒగ్గు కిషన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**



అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కౌడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కౌడిపల్లి గ్రామానికి చెందిన మృతుడు రెడ్డి శేఖర్ (40) సంవత్సరాలు ఉదయం అందాజ ఏడు గంటలకు బహిర్ భూమికి వెళ్లి వస్తానని తిరిగి ఇంటికి రాకపోవడంతో కొడుకు శివకుమార్ తన స్నేహితునితో కలిసి 9 గంటల ప్రాంతంలో వెతుకుతుండగా గ్రామ శివారులో గల చెరువు కట్ట ప్రక్కనే ఉన్నటువంటి పురక చెట్టుకు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. మృతుడు గత కొంతకాలంగా అనారోగ్యం, ఆసుపత్రి ఖర్చులుఅప్పుల్లో కూరుకుపోగా అంతేకాకుండా వ్యవసాయ పొలంలో బోర్లు వేసి ఐదు లక్షల వరకు అప్పు కావడంతో ఎలా తీర్చాలో తెలియని పరిస్థితిలో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

# బదిలీపై వెళ్లిన సిఆర్టి ఉపాధ్యాయుడు దుర్గయ్యకు సన్మానం

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

కౌడిపల్లి మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాలుగా ఆశ్రమ పాఠశాలలో సిఆర్టి ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించి శంకరంపేట్ బదిలీపై వెళ్లడంతో ఉపాధ్యాయులు దుర్గయ్య ను ఉపాధ్యాయుల బృందం శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ జయరాజు ఉపాధ్యాయుల బృందం తదితరులున్నారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

**రేగోడు మేజర్ న్యూస్:**

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన రేగోడు మండలం లోని గజ్వాడా లో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్సై పోచయ్య కథనం ప్రకారం కుమ్మరి వెంకయ్య 65 కుమ్మరి వృత్తి తో పాటు వ్యవసాయం చేస్తుండే వాడని శుక్రవారం ఉదయం మృతుడు తన ఇంటిముందున్న రేకుల షెడ్డులోని బుట్టలో టూత్ బ్రష్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు చేతికి విద్యుత్ షాక్ తగిలి పడిపోవడంతో తల వెనుక భాగంలో బలమైన గాయం కావడంతో మరణించినట్లు మృతుని భార్య ఎల్లమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**




కౌడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం నాడు స్వయం పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. స్వయంపాలన దినోత్సవములో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డిటిడిఓ గా కిరణ్, హెచ్ డబ్ల్యు ఓ గా సుమన్, ఉపాధ్యాయులుగా హర్షవర్ధన్, లక్ష్మణ్, కార్తీక్, అరవింద్, సిద్ధార్థ్, వంశీ, మాయ, శరత్, పవన్ రాహుల్, ఈశ్వర్, శ్రీకాంత్, రామ్ చరణ్, తరుణ్, నర్సింగ్, కుమార్, ఏఎన్ఎం గా ప్రదీప్, పీఈటీగా జగదీష్ విధులు నిర్వహించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన వారికి హెచ్ డబ్ల్యు ఒ జయరాజ్ ఉపాధ్యాయుల బృందం బహుమతులను అందజేశారు.

# అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

కూతురి వివాహానికి చేసిన అప్పులు తీర్చలేక తనకు తానే ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ గ్రామ శివారులోని మంజీరా నది ప్రక్కన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొల్చారం మండలంలోని చిన్నగనాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి రత్నయ్య(45) కూతురు వివాహం కు చేసిన అప్పులు తీర్చలేక తనలో తాను బాధపడుతూ తనకు తానుగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య మరియమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సూర్య
శనివారం 28 ఫిబ్రవరి 2026

# వివేకానంద పాఠశాలలో..ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు.

**223 రకాల ప్రాజెక్టుల తయారీ.**
**పిల్లల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకే..**
**ఈ వైజ్ఞానిక ప్రదర్శనలు ఏర్పాటు.**
**జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఎఫ్.ఆర్.ఓ విద్యాసాగర్ లు.**






**రామాయంపేట, మేజర్ న్యూస్**

బాల బాలికల్లో తమ సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైద్యానికి ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పేర్కొన్నారు. అందువల్ల ప్రభుత్వం ప్రతి ఏటా సైన్స్ ఫెయిర్ దినోత్సవాన్ని అట్టహాసంగా జరుపుతుందన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం నాడు రామాయంపేట పట్టణంలోని వివేకానంద పాఠశాలలో 223 ప్రాజెక్టులతో ఆ చిన్నారులు తయారుచేసిన ఎన్నో వినూత్న పరికరాలు ఆలోచింపజేశాయి. సమాజంలో ఉపయోగపడే విధంగా రెండవ తరగతి నుంచి పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులు తమ బుర్రకు పదులు పెట్టి చక్కటి ప్రయోగాలు చేసి చూపారు.దీనిలో రోబో వేషధారణ,పురుగుమందుల రహిత వ్యవసాయం,ప్లాస్టిక్ రహిత పాత్రల వాడకం, ఆకాశ,రోడ్లపై ప్రయాణ మార్గాలు, ఆరోగ్య పరిరక్షణ తదితర వాటిపై చేసిన పరికరాలు తమ ప్రతిభను వెలికి తీసేలా కనిపించాయి.కాగా ఈ ప్రదర్శనను వివేకానంద విద్యాలయం కరస్పాండెంట్ రామ్ కుమార్,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఫారెస్ట్ రేంజ్ అధికారి విద్యాసాగర్,ఉప అధికారి గీత,ఎక్సైజ్ సీఐ నరేందర్,ఎస్సై లు విజయ సిద్ధార్థ,హరీష్ లతోపాటు ఉపాధ్యాయులు రాంప్రసాద్, నీరజ, జ్యోతిక, శేఖర్, భరత్,విద్యార్థుల తల్లిదండ్రులు తిలకించి పిల్లల ప్రతిభను ప్రశంసించారు.

# విద్యాభివృద్ధి కి చేసిన సేవలు చిరస్మరణీయం.

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..



**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట మండలంలో విద్యాభివృద్ధికి మండల విద్యాధికారి డి వెంకటేశం చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలో బాయ్ కాడి పద్మయ్య ఫంక్షన్ హాల్ లో మండల విద్యాధికారి. పిఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి వెంకటేశం ఉద్యోగ విరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి డి వెంకటేశం దంపతులను పూలమాలలు శాలువాలతో సన్మానించిన అనంతరం మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరితో వెంకటేశం సౌమ్యంగా అందర్నీ కలుపుకొని పోయే వ్యక్తిగా ఉంటారన్నారు. అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి పోలీస్ సిబ్బందితోపాటు. ఆయా ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా మండల నాయకులు ఉద్యోగ విరమణ పొందిన వెంకటేశం పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. వివిధ పార్టీల నాయకులు. ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల సిబ్బంది . పలువురు ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర జిల్లా మండల నాయకులు. వివిధ పార్టీల మండల నాయకులు ఉపాధ్యాయ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# మైనార్టీ మండల అధ్యక్షుడిగా సలీం

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



పెద్దశంకరంపేట మండల మైనార్టీ అధ్యక్షుడిగా సలీం ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక మోతీషాహీద్ దర్గాలో ఏర్పాటు చేసిన పోలింగ్లో ఆయన అధ్యక్షుడిగా విజయం సాధించారు. ఆయనతో పాటు వైస్ ప్రసిడెంట్గా ఎండీ.జాకీర్రాజా, సెక్రటరీగా ముక్రమ్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, మైనార్టీ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నూతన అధ్యక్షుడు ఎండీ.సలీం పేర్కొన్నారు.

# ఇంటర్ పరీక్షలు సాఫీగా జరగాలి

## జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్పష్టం చేశారు.శుక్రవారం నర్సాపూర్ లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో జరుగున్న పరీక్షలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరగాలని,విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.త్రాగునీరు, విద్యుత్ సరఫరా,అత్యవసర మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు విరమణ తప్పనిసరి.

**రామాయంపేట మేజర్ న్యూస్**



ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరని మండల విద్యాధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. రామాయంపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్ పదవి విరమణ సభ శుక్రవారం జరిగింది. దీనిలో పిఆర్టియు జిల్లా గౌరవాధ్యక్షులు సబ్బని శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ప్రమోద్ కుమార్,సహా ఉపాధ్యాయులు చేరుకొని భాస్కర్ తమ విధుల్లో ఏనాడూ నిర్లక్ష్యం చేయలేదంటూ ప్రశంసించారు. అంతేకాదు తాను సొంతంగా ఖర్చు చేసి పాఠశాలలో మొక్కలను పెంచాడని కితాబిచ్చారు. అనంతరం స్కూల్లో బాలికల నృత్యాలు ఎంతగానో అలరించాయి. రికార్డింగ్ డాన్సులు చేసి మైమరిపించారు.

# విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని తునికి ఎంజేపీటిబీసీడబ్ల్యుఆర్ స్కూల్ & జూనియర్ కాలేజీ విద్యార్థులకు రహదారి భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించడం రోడ్లపై వ్యక్తిగత భద్రతను నిర్ధారించుకోవడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, కౌడిపల్లి ఎస్సై అమరేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు భద్రతకు సంబంధించిన వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, అధిక వేగంతో వాహనం నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని వివరించారు. అలాగే పాదచారులు పాటించాల్సిన నియమాలు మరియు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అధికారులు విద్యార్థులతో పరస్పరంగా మాట్లాడి వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరి బాబు, ఏటీపీ జాన్ వెస్లీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.